నిందితుడి అరెస్టు చూపుతున్న సీఐ గోపి

రాత్రి వేళల్లో షాపుల్లో దొంగతనాలు

సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడి పట్టివేత

మట్టెవాడ, సెప్టెంబర్ 11: రాత్రి సమయాల్లో మూసి ఉన్న షాపుల తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఒకరిని అరెస్టు చేసినట్లు మట్టెవాడ సీఐ టి.గోపి తెలిపారు. కొన్ని రోజులుగా మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూసి ఉన్న షాపుల్లో దొంగతనాలు జరుగుతున్నాయి. గత నెల 27న ఏడు మోరీల వద్ద జగదాంబ ఐరన్ షాపు, దుర్గా ఐరన్ షాపు, కనకదుర్గ ఐరన్ షాపుల్లో దొంగతనాలు జరిగాయి. కనకదుర్గ ఐరన్ షాపు యజమాని చల్లా శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో దృష్టి సారించిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా ప్రధాన నిందితుడైన జువ్వనూరు బసవరాజు అలియాస్ ఎండీ సలీం అలియాస్ రాజు(50)ను హంటర్‌రోడ్డులో అరెస్ట్ చేశారు. అతడు హైదరాబాద్‌లోని చంద్రాయనగుట్ట, శివంపల్లి, వరంగడ్డ ప్రాంతానికి చెందిన వ్యక్తి అని, అతడు దొంగతనానికి ఉపయోగించిన గడ్డపార, స్క్రూ డ్రైవర్, దొంగిలించిన నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

కరీమాబాద్‌లో ఒకరి ఆత్మహత్య

కరీమాబాద్, సెప్టెంబర్ 11: ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీమాబాద్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తాళ్లూరి అయ్యప్పచారి(55) వడ్రంగి పని చేస్తున్నాడు. నిత్యం మద్యం తాగుతున్నాడు. ఈ క్రమంలో మద్యం తాగొద్దని కుటుంబ సభ్యులు కోరగా, బుధవారం మామునూరు పరిధి టీచర్స్‌కాలనీలోని తమ ఫర్నిచర్ షాపులో ఉరేసుకున్నాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చిన్నవడ్డేపల్లి చెరువును సందర్శించిన డీసీపీ

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 11: దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువును సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా బుధవారం రాత్రి సందర్శించారు. వినాయక నిమజ్జనం సమయంలో చేపట్టాల్సిన బందోబస్తుపై ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్‌కు సూచనలు చేశారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్ట్

కాశీబుగ్గ, సెప్టెంబర్ 11: వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లికి చెందిన రావిరాకుల స్వాతి హత్య కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎనుమాముల పోలీసులు తెలిపారు. వరకట్న వేధింపులు తాళలేక ఈ నెల 5న స్వాతి క్రిమిసంహారక మందు తాగింది. ఈ క్రమంలో చికిత్స పొందుతూ 9న మృతి చెందింది. కేసు నమోదు చేసిన పోలీసులు మృతురాలి భర్త నిరంజన్, అత్త నిర్మలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మామునూరు ఏసీపీ బి.తిరుపతి తెలిపారు.

సెల్‌ఫోన్‌కు సందేశాలు పంపించి..

లక్షల్లో టోకరా

- వెలుగు చూస్తున్న సైబర్ నేరాలు
- ఫేక్ మెసేజ్‌లను నమ్మొద్దు
- మట్టెవాడ సీఐ తుమ్మ గోపి

మట్టెవాడ, సెప్టెంబర్ 11: జిల్లాలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మోసగాళ్లు సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు పంపి లక్షల రూపాయలను కొల్లగొడుతున్నారు. మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలపై బుధవారం సీఐ తుమ్మ గోపి వివరాలు వెల్లడించారు. వరంగల్‌కు చెందిన మధుకుమార్ సెల్‌ఫోన్‌కు మీరు పెట్టిన డబ్బుకు రెండింతలు ఇస్తామని మెసేజ్ వచ్చింది. దాన్ని నమ్మి ఆయన మొదట రూ. 1.27 లక్షలు పెట్టుబడి పెట్టారు. అలా పలుమార్లు కలిపి మొత్తం రూ. 5.97 లక్షలు పెట్టుబడి పెట్టాడు. అనంతరం ఆ లింక్ మెసేజ్ ఫ్రాడ్‌గా భావించి పోలీసులను ఆశ్రయించాడు. అలాగే, సైబర్ నేరగాళ్లు సుజాతకు మార్ మాల్యా ఫేస్‌బుక్ అకౌంట్‌ను హ్యాక్ చేసి, డబ్బులు ఇవ్వకుంటే తన ఫొటోతో పాటు ఫ్యామిలీ ఫొటోలను మార్ఫింగ్ సోషల్ మీడియాలో పెడతామని బెదిరించడంతో రూ. లక్ష ఇచ్చారు. శ్వేత ఫేస్‌బుక్‌ను హ్యాక్ చేసి తన ఫ్రెండ్ వలె మాట్లాడి ఆమె నుంచి రూ. 50 వేలను నేరగాళ్ల ఖాతాలో వేసుకున్నారు. మడిపల్లి సంతోష్ వాట్సాప్‌కు యూనియన్ బ్యాంకు లోగోతో మెసేజ్ రావడంతో ఆ లింక్‌ని క్లిక్ చేశాడు. దీంతో మరుసటిరోజు అతడి బ్యాంకు ఖాతా నుంచి రూ. 93 వేలు డెబిట్ కావడంతో అవాక్కయ్యాడు. నిషాశర్మ తన ఫోన్‌కు వచ్చిన మెసేజ్ లింక్‌ను ఓపెన్ చేయడంతో రూ. 36 వేలు బ్యాంకు ఖాతా నుంచి కట్ అయ్యాయి. గుత్తికొండ తిరుపతి ఫేస్‌బుక్‌కు లోన్ ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇస్తామని లింక్ పంపారు. స్పందించిన అతడు డబ్బులను విడతల వారీగా లింక్‌కు జమ చేస్తూ రూ. 36 వేలు పోగొట్టుకున్నాడు. అలాగే, రమేశ్‌బాబు తన క్రెడిట్ కార్డు నుంచి రూ. 25 వేలు పోగొట్టుకున్నాడు. ఇలా రోజుకో బాధితుడు స్టేషన్‌కు వస్తున్నాడని సీఐ తెలిపారు. ఫేక్ మెసేజ్‌లను నమ్మొద్దని ఆయన కోరారు.

డేటా సేకరణలో సీఆర్పీల పాత్ర కీలకం : డీఈవో

గిర్మాజీపేట, సెప్టెంబర్ 11: ఫీల్డ్ లెవల్‌లో డేటాను సేకరించేది సీఆర్పీలని, వారి పాత్ర చాలా కీలకమని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. ప్రభుత్వ డైట్ కళాశాలలో బుధవారం సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వర్తించాలని డీఈవో ఉద్యోగులకు సూచించారు. ప్లానింగ్ కో ఆర్డినేటర్ విజయ్‌కుమార్ యూడైస్ ప్లస్, డేటా క్యాప్చర్ ఫార్మాట్‌ను పూర్తి చేసే విధానాన్ని వివరించారు.

గిర్మాజీపేట: మాట్లాడుతున్న డీఈవో జ్ఞానేశ్వర్

ఏఎంవో సుజన్‌తేజ మాట్లాడుతూ ఎఫ్ఏవన్ మార్కులను యాప్‌లో ఎంటర్ చేయాలన్నారు. సీఎంవో కుడికాల సుభాష్ మాట్లాడుతూ యూనిఫాం క్లాత్ రిసీవింగ్ వివరాలను మండల లాగిన్ క్రీడెన్షియల్స్, స్కూల్ లాగిన్ క్రీడెన్షియల్స్ ద్వారా ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. డీఎస్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పనిని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజావాణితో విద్యుత్ సమస్యలు పరిష్కారం

ఎస్ఈ మధుసూదన్‌రావు

పర్వతగిరి, సెప్టెంబర్ 11: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పొలంబాట, ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ మధుసూదన్‌రావు అన్నారు. మండలంలోని పెద్దతండాలో బుధవారం విద్యుత్ శాఖ జిల్లా సీనియర్ అకౌంటెంట్ సంజీవరావుతో కలిసి వినియోగదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. తండాలో మీటర్లు లేని 50 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి రసీదులు అందించారు. మండలంలో ప్రమాదకరంగా ఉన్న లైన్లను సరిచేస్తున్నామని తెలిపారు. 300 మిడిల్ పోల్స్ వేసి సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు. సమావేశంలో ఏడీఈ చంద్రమౌళి, అకౌంట్స్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ సిబ్బంది కిషన్, రవినాయక్, బీక్యా, శ్రావణ్, పూర్ణాచారి, అనిల్, నాయకులు అనిల్‌రావు, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు రసీదులు అందజేస్తున్న ఎస్ఈ మధుసూదన్‌రావు

మున్సిపల్ కార్మికుల వేతనాల్లో కోత

వర్ధన్నపేట, సెప్టెంబర్ 11: మున్సిపాలిటీ కార్మికుల వేతనాల్లో అధికారులు కోత విధించడంతో కార్మికులు లబోదిబోమంటున్నారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న స్వీపర్, కామటి, వాటర్‌మెన్, డ్రైవర్ల జూన్ నెల వేతనంలో కమిషనర్ కోత విధించారు. దీంతో కార్మికులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయమై కార్మికులు కమిషనర్ జోనాను అడగడంతో పొంతన లేని సమాధానం చెబుతున్నట్లు కార్మికులు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని కార్మికులు చెబుతున్నారు. కాగా, కార్మికుల వేతనాల్లో కోత విధించడంపై పలు విమర్శిస్తున్నారు.

ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్

పర్వతగిరి, సెప్టెంబర్ 11: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు వరంగల్ రీజియన్‌లోని వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లిలో ఐదో తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి పీ అపర్ణ తెలిపారు. ప్రవేశ పరీక్ష వాసిన ఎస్సీ విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కోరారు. ఈ నెల 12న మడికొండలోని కాలేజీలో స్పాట్ కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శిగా సోమన్న

వర్ధన్నపేట, సెప్టెంబర్ 11: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ కార్యదర్శిగా కట్రాల ప్రభుత్వ పాఠశాల పీఈటీ గుగులోత్ సోమన్న బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎస్‌జీఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల పరిధిలోని జోనల్ కమిటీ బాధ్యులు సోమన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు ఆయనను అభినందించారు.

19లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి

గీసుగొండ, సెప్టెంబర్ 11: కేయూ దూరవిద్యలో ద్వితీయ, తృతీయ విద్యా సంవత్సరం పరీక్ష ఫీజును ఈ నెల 19లోగా చెల్లించాలని కేయూ దూరవిద్య కో ఆర్డినేటర్ శ్రీకాంత్ కోరారు. విద్యార్థులు ధర్మారంలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో ఫీజు చెల్లించొచ్చని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

మద్దతు ధర అమలుకు కృషి చేయాలి

కాశీబుగ్గ, సెప్టెంబర్ 11: వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త మద్దతు ధరను అక్టోబర్ నుంచి అమలు చేసేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శులు కృషి చేయాలని జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ సూచించారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్కెట్లలో ఏర్పాటు చేయాల్సిన మౌలిక వసతులపై చర్చించారు. సమావేశంలో డీడీఎం వి.పద్మావతి, డీఎంవో సురేఖ తదితరులు పాల్గొన్నారు.

17న ప్రజాపాలన దినోత్సవం

ఖిలావరంగల్, సెప్టెంబర్ 11: ప్రజాపాలన దినోత్సవాన్ని ఈ నెల 17న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించేందుకు జిల్లాల వారీగా అతిథులను కేటాయిస్తూ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. అలాగే, జిల్లాలోని జీపీలు పట్టణాల్లోని వార్డు కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ప్రభుత్వ స్థలంలో కట్టిన ఇళ్ల కూల్చివేత

వర్ధన్నపేట, సెప్టెంబర్ 11: కట్రాల శివారులోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ఇండ్లను తహసీల్దార్ విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో బుధవారం సిబ్బంది కూల్చివేశారు. జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వే నంబర్ 32లో కొంత మంది ఆరు గృహాలను నిర్మించారు. ఈ కట్టడాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తహసీల్దార్ సిబ్బందితో కలిసి పోలీసుల సహకారంతో కూల్చివేయించారు. అలాగే, ఉప్పరపల్లి క్రాస్‌రోడ్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ స్థలంలో కట్టిన ఇంటిని కూల్చివేస్తున్న సిబ్బంది

పడేసిన బ్లూచిప్

సెన్సెక్స్ 398, నిఫ్టీ 122 పాయింట్ల పతనం

ముంబై, సెప్టెంబర్ 11: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాలోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడంతో ప్రారంభంలో లాభపడిన సెన్సెక్స్ చివర్లో భారీగా నష్టపోయింది. అటు నిఫ్టీ తన 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది. టాటా మోటర్స్, రిలయన్స్, ఎల్ అండ్‌టీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 398.13 పాయింట్లు కోల్పోయి 81,523.16 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 122.65 పాయింట్లు కోల్పోయి 24,918.45 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్‌లో టాటా మోటర్స్ అత్యధికంగా 6 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఎస్బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా నష్టపోయాయి. కానీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు మాత్రం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 70 డాలర్ దిగువకు పడిపోయినప్పటికీ ఆసియా మార్కెట్లలో కరెక్షన్ జరిగిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రంగాలవారీగా ఆయిల్ అండ్ గ్యాస్ 2.25 శాతం, మెటల్ 1.35 శాతం, యుటిలిటీ 1.29 శాతం, ఆటో 1.17 శాతం, కమోడిటీస్ 1.14 శాతం, టెలికం రంగ షేర్లు కుదేలయ్యాయి.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia.

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.go.in పై చూడవచ్చును.

నం. C/C/Catg./GMUs/A1,A,B,C/1/2024
తేది: 10-09-2024

PUB/0902

ఇ-టెండింగ్ పోర్టల్ అనగా www.ireps.gov.in ద్వారా కేటరింగ్ స్టాల్స్ & మిల్క్ స్టాళ్ళు ఏర్పాటు మరియు ఆపరేషన్ కొరకు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుచున్నారు. తదనుగుణంగా, సికింద్రాబాద్ డివిజన్ A1,A,B కేటగిరి స్టేషన్ల వద్ద 10 మిల్క్ స్టాళ్ళు & A1,A,B,C కేటగిరి స్టేషన్స్ వద్ద 36 కేటరింగ్ స్టాల్స్ ఏర్పాటు మరియు ఆపరేషన్ నిమిత్తం సికింద్రాబాద్ డివిజన్ టెండర్లు జారీ చేసింది అవి https://www.ireps.gov.in వెబ్‌సైట్ ప్రకటించబడినవి.

కేటగిరి	టెండర్ నెం.	బిడ్ల దాఖలుకు చివరి తేది	వివరణ
క్యాటరింగ్ స్టాల్స్	SCCATG0702024 నుండి SCCATG1052024	23-09-2024 న 15.00 గంటల వరకు	సికింద్రాబాద్ డివిజన్‌లో A1, A, B, C కేటగిరి రైల్వే స్టేషన్ల వద్ద 36 క్యాటరింగ్ స్టాల్స్ (టీ స్టాల్స్ మరియు ఫ్రూట్ జ్యూస్ స్టాల్స్ ఏర్పాటు మరియు ఆపరేషన్ కొరకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి. వివరాల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in చూడండి.
మిల్క్ స్టాల్స్	SCCATG1072024 నుండి SCCATG1162024	03-10-2024 న 15.00 గంటల వరకు	సికింద్రాబాద్ డివిజన్‌లో A1, A, B, కేటగిరి రైల్వే స్టేషన్ల వద్ద 10 మిల్క్ స్టేషన్లు ఏర్పాటు మరియు ఆపరేషన్ కొరకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి. వివరాల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in చూడండి.

ఆసక్తి గల పార్టీలు మరియు కాంట్రాక్టర్లు ఇ-టెండర్ నోటీస్ గురించిన పూర్తి సమాచారం కొరకు పైన తెలిపిన వెబ్‌సైట్‌ను చూడండి. విచారణలు/స్పష్టీకరణ కొరకు దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించండి.

A1163 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్

వాణిజ్య

మేకిన్ తెలంగాణే లక్ష్యం

ఏఐని అందరికీ అందుబాటులోకి తేవాలి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలిపేలా 'మేకిన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్‌లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూసీఎఫ్ఐ) హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలోని ఓ హోటల్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందన్నారు. ఇక ఉద్యోగుల సృజనాత్మకతను వెలికి తీసి ఆయా రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని కొనియాడారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఈసీఐఎల్, ఎన్ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్‌కో, కెసీపీ సిమెంట్స్, హెఏఎల్, మిథాని, బీఈఎల్ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకాలు అందజేశారు.

క్యూసీఎఫ్ఐ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల్లోనూ ఏఐ భాగమైపోయిందని, దీనిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన విధానాలతో ముందుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల భవిష్యత్ అవసరాలు తీర్చేలా స్కిల్డ్ వర్కిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏఐ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫోరం జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణరావులు కూడా మాట్లాడారు.

2 రోజుల్లో 1,000 అప్

మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: బంగారం మళ్లీ ప్రియమవుతున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌కావడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో గడిచిన రెండు రోజుల్లో పుత్తడి ధర రూ.1,000 ఎగబాకింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం ధర మరో రూ.500 పెరిగి రూ.74,600 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.74,100గా ఉన్నది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. పారిశ్రామికవర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఉండటంతో కిలో వెండి రూ.500 అధికమై రూ.85 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 22 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.380 అధికమై రూ.67,150కి చేరుకోగా, 24 క్యారెట్ ధర రూ.410 ఎగబాకి రూ.73,250కి చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.500 ఎగబాకి రూ.91,500 పలికింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 2,550.90 డాలర్లు పలుకగా, వెండి 29.11 డాలర్లకు చేరుకున్నది.

DVV
BOX OFFICE
SHIVATHANDAVAME
3వ వారం
సరిపోదా శనివారం
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్నూల్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30PM
SVC సందీప ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
త్రిసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,11.15,2.25,4.35 7.05,7.35,10.25,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.00,3.35,7.10,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.10,1.10,3.50,7.25,11.00
PVR ఇనిఆల్టిమాల్ - మాదాపూర్ 10.00,1.05,4.15,7.25 10.30,11.00PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.15,12.15,3.50,6.25 ,7.25,10.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 9.10,12.45,4.00,4.45, 7.25,10.30,11.00PM
PVR సినిఆర్ - ఎర్రమంజిల్ 9.25,1.05,3.40,7.15, 10.15,10.50PM
PVR సినిఆర్ - మూసారంబాగ్ 11.40,1.05,4.15,7.25, 10.30,11.00PM
PVR ప్రిస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.25,1.15,4.05,7.40,11.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.40,1.15,4.05,7.20,10.55
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 9.40,1.55,3.45,7.20,11.55
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.15,12.35,4.05,7.35,11.05
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 9.15,12.35,4.05,7.35,10.50
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.15,10.00,12.35,4.05,7.35
మంత్రామాల్ - అత్తాపూర్ 9.15,12.35,4.05,7.35,11.05
Cinepolis సుధ - శాలిబండ 9.30,12.50,4.20,7.50,11.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15 2.50,6.25,10.00,7.15,10.50
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 10.45,11.55,3.30,6.00 ,7.00,9.30,10.40PM
INOX ఎం.పి.మాల్-కాచిగూడ 10.45,2.20,6.00,9.30,10.20
INOX సత్యనెక్లెస్ మాల్ - కూడిగూడ 10.55,11.55,3.30,6.00 ,7.00,9.40,10.40PM
INOX అశోక ఎ/సి - వైజంక్షన్ 10.45,2.20,6.00,7.00,9.30
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 9.30,12.40,4.00,7.30,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 10.00,12.40,4.30,7.15,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 9.30,12.40,4.00,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.30,6.30,10.15
లక్ష్మీనరసింహా - మియాపూర్ 11.30,3.00,6.30,10.00
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.15,12.15,1.30,3.30,4.45 6.45,8.00,10.00,11.15
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 9.00,12.30,4.00,7.15,10.30
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,12.30,7.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,1.15,4.30,7.30,10.45
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.05,1.10,4.25,7.40,10.40
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,4.00,7.25,10.50
ఎం.జె.ఆర్ - నారాయణపల్లి 10.15,1.35,4.00,7.20,10.50
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
ఏషియన్‌రాధిక - కాప్రా 10.20,1.40,4.15,7.35,10.50
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.05,12.45,4.00,7.15,10.30
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.35,11.35,1.10,4.00, 6.45,7.00,10.25
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.45,12.55,4.15,7.30,10.50
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 12.15,3.45,7.15,10.45
టివోలి టివోలి - సికింద్రాబాద్ 12.30,3.50,7.20,10.05
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.50,2.15,6.00,9.30
సినీమార్డ్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.00,7.20,10.50
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,12.00,1.15,4.35 7.40,7.55,10.40,11.15
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.30,6.00,9.30
జెడ్ ఎ/సి - చందానగర్ 9.45,1.20,4.30,7.